keratam.in www.digital.keratam.in

# కెరటం

గురువారం, 12 జనవరి 2023 పేజీలు 08

# సకల హంగులు..

- చుట్టూ అందమైన హరితవనం.. నందనవనాన్ని తలపించేలా..
- అధునాతన సౌకర్యాలతో.. ముస్తాబైన జిల్లా సమీకృత జిల్లా కార్యాలయం
- నేడు సీఎం కేసీఆర్ చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్





## ఎనిమిది ఏళ్ల పాలనలో

# జిల్లాకు ఏం ఒరగబెట్టారు

- ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

గడిచిన ఎనిమిది ఏళ్లలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి జిల్లా ప్రజలకు ఏం ఒరగ బెట్టిందని బిఎస్పీ ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు.. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఏజెన్సీ



ప్రాంతామైన ఈ జిల్లాలో పోడు సమస్య తీవ్రంగా ఉందని కూర్చి వేసుకుని కూర్చుని దగ్గరుండి పట్టాలు ఇస్తానని మాట ఇచ్చిన సీఎం ఇప్పటి వరకు ఇచ్చిన హామీని నెరవేర్చారా అని నిలదీశారు.. బయ్యారం ఉక్కు పరిశ్రమ,గిరిజన యూనివర్శిటీ ఎంత వరకు వచ్చిందని దెప్పి పొడిచారు...ఆయన వస్తున్న సందర్భంగా అధికార పార్టీ నేతలు అధికారులు హడావుడి చేస్తున్నారని రంగులు పూసి అదే అభివృద్ధి అని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు..ఎట్టి పరిస్థితుల్లోనూ ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో ప్రజాసమస్యలపై నిలదీస్తామనే కారణంతో యెర్రా కామేష్ ను ఒకటవ టౌన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.అక్రమ అరెస్ట్ హేయమైన చర్య అని



పోలీసులు అరెస్ట్ ల ద్వారా ఉద్యమాలను అడ్డుకోలేరని కామేష్ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గంధం మల్లికార్జున్ రావు,సాయి,నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్,పవన్ తదితరులు పాల్గొన్నారు



# గుర్తింపు ఎన్నికలు జరపాలని వినతి

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సింగరేణిలో ఎన్నికలు జరుపాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇచ్చినవారిలో ఏఐటీయూసీ జాతీయ నాయకులు బోసు, వాసిరెడ్డి సీతారామయ్య ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఎస్.బాలరాజు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోరిమి రాజ్ కుమార్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జెనరల్ సెక్రటరీ మెమోరాండం అందించారు. ఈ సందర్భంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ మాట్లాడుతూ తాము కోర్ట్ ఉత్తర్వులను అమలు పరిచే క్రమములో ఇప్పటికే రిజిస్టర్డ్ యూనియన్లందరికి 3 సార్లు లెటర్స్ పంపించామని, అందులో 17 యూనియన్ల వారు స్పందించారని, మిగతావాళ్ళు అందుబాటులో లేరని తెలిపారు. యాజమాన్యంకు కూడా నోటీసులు పంపించడం జరిగిందన్నారు. ఈ విషయంలో చీఫ్ లేబర్ కమిషనర్ కూడా పర్యవేక్షిస్తున్నారు. అయినప్పటికీ యాజమాన్యం స్పందించక పోతే ఆర్ఎస్సీ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరుగుతుంది. సింగరేణి యాజమాన్యంపై కాంటెంప్ట్ అఫ్ ది కోర్ట్‌కు వెళ్లడం జరుగుతుంది అని కావున యాజమాన్యం వెంటనే ఎన్నికలు జరుపాలని డిమాండ్ చేశారు.





### ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను

# విజయవంతం చేయండి

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి గూడెం జిల్లా కోర్ట్ లో ఫిబ్రవరి 11న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.చంద్రశేఖర ప్రసాద్ బుధవారం జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు.ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్‌కు సంబంధించి సీనియర్ న్యాయవాదులు గంగాధర్, కొత్తపల్లి రామారావు, గాదే రామచంద్ర రెడ్డి, రావి విజయ్ కుమార్,అంబటి రమేష్ కుమార్ మక్కడ్, ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మేనేజర్ రామకృష్ణ మక్కడ్ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి వసంత కుమార్ నాయక్,న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి శోభన్, జిల్లా ఆర్టిసి స్టాండింగ్ కౌన్సిలింగ్ రాజమల్లు పాల్గొన్నారు.







## రాత్రి కూడా పోలీసుల అదుపులోనే..

### పోలీసు స్టేషన్‌లో నిద్రిస్తున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

రాత్రి కూడా పోలీసుల అదుపులోనే టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఉన్నారు. పోలీసు స్టేషన్‌లో నిద్రించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ.. సీఎం కెసిఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి తీవ్రవాదుల్లాగా.. ఒక దేశద్రోహులు లాగా మానవత్వం లేకుండా స్టేషన్లో పడేసి ఇబ్బంది పెట్టడం ఇది కేసీఆర్ ప్రభుత్వానికి నిర్వచనం అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దుర్మార్గమైన చర్యలు దేనికి సంకేతాలు ఇస్తున్నారు అర్థం కాని పరిస్థితిలో తెలంగాణ సమాజం ఉన్నదన్నారు. అక్రమ అరెస్టులో కాంగ్రెస్ నాయకులు టిపిసిసి సభ్యులు నాగ సీతారా ములు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ రామ్ లక్ష్మణ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ అబిద్, కొత్తగూడెం నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ కోటేష్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ తేజావత్.శ్రీనివాస్‌ని అరెస్టు చేసి స్టేషన్లో బందించడం జరిగింది.





## సిఎం పర్యటనకు పటిష్టమైన బందోబస్తు

### ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు పర్యటనలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ తెలియజేసారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో ట్రాఫిక్ ఆంక్షలను గమనిస్తూ పోలీసు వారికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సుమారుగా 2000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. బందోబస్తు కొరకు హాజరయిన అధికారులు మరియు సిబ్బందికి పాల్వంచ సుగుణా గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు ఎస్పీ బ్రీఫింగ్ చేశారు. ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన ప్రదేశాల్లో సక్రమంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.





# సకల హంగులు..

- చుట్టూ అందమైన హరితవనం.. నందనవనాన్ని తలపించేలా..
- అధునాతన సౌకర్యాలతో.. ముస్తాబైన జిల్లా సమీకృత జిల్లా కార్యాలయం
- నేడు సీఎం కేసీఆర్ చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

సకల సౌకర్యాలు.. విశాలమైన గదులు.. ఆధునిక హంగులు.. చుట్టూ అందమైన హరితవనం.. నందనవనాన్ని తలపించేలా అందరికీ అందుబాటులో ఉండేలా కొత్తగూడెం నుండి పాల్వంచ వెళ్ళు జాతీయ రహదారి ప్రక్కన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ( ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్) సిద్ధం అయినట్లు చెప్పారు. ఈ భవనాన్ని 12వ తేదీ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు లాంఛనంగా ప్రారంభించనున్నారని చెప్పారు.

**26 ఎకరాల్లో ఐడిఓసి..**

నూతన జిల్లాలు ఏర్పాటు తదుపరి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 26 ఎకరాల కె.ఎస్.ఎం



స్థలంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం 56.50 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. ఐడీవోసిలోనే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి క్యాంపు కార్యాలయాలను నిర్మించినట్లు చెప్పారు.

**సకల హంగులు..**

ఐడీవోసిలో 56 శాఖలకు గదులను నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ల కోసం మూడు చాంబర్లను, విజిటర్స్ వెయింటింగ్ హాల్‌తో పాటు, ఇంటిగ్రేటెడ్ మీటింగ్ హాల్‌ను నిర్మించారని చెప్పారు. కలెక్టర్, ఇద్దరు అదనపు కలెకర్లు, పరిపాలనా అధికారి చాంబర్లను కేస్ట్ సీలింగ్ (సెంట్రల్ ఏసీ) చేశారు. సమీకృత సమావేశ మందిరాన్ని సైతం సెంట్రల్ ఏసీగా మార్చారు. జీం2 పద్ధతిన నిర్మించిన కలెక్టరేట్‌లో అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. కలెక్టరేట్ పై భాగంలోకి చేరుకునేందుకు రెండు లిఫ్టలను ఏర్పాటు చేశారు.

**అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా...**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలువనుందని చెప్పారు. ఈ మేరకు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లును పర్యవేక్షించారు. 12వ తేదీ ఉదయం 9 గంటలకు అన్ని శాఖల జిల్లా అధికారులు కార్యాలయానికి చేరుకోవాలని ఆదేశించారు. మధ్యాహ్నం ముఖ్యమంత్రి ఐడీవోసికి హెలికాప్టర్ లో వస్తారని, పోలీసుల గౌరవ వందనం, ఐడీవోసి శిలా ఫలకం అవిష్కరణ, కలెక్టర్ ఛాంబర్ పరిశీలన తదుపరి జిల్లా అధికారులతో సమీక్ష, తదుపరి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించ నున్నారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న రజాక్

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

రుద్రంపూర్ అయ్యప్ప స్వాములు 41 రోజుల దీక్ష అనంతరం శబరిమలైకి ఇరుముడి కట్టుకొని ప్రయాణమవుతున్నారు. ఈ కార్యక్రమానికి టీబీజీకే వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొన్నారు. వారు ఇరుముడి కార్యక్రమాన్ని వీక్షించి కార్యక్రమానంతరం అయ్యప్ప దీక్షా స్వాములకు వీడ్కోలు పలికి క్షేమంగా వెళ్లి రావాలని అందరికి తెలియ పరిచినారు. ఈ కార్యక్రమంలో రాజా పాటు రుద్రపూర్ సర్పంచ్ ఉమ్మడి సాగర్ మరియు వికేసిఆర్ మేనేజర్ శంకర్, సురేష్, సత్యనా రాయణ, దీక్ష తీసుకున్న స్వాముల కుటుంబ సభ్యులు, శ్రేయోభి లాషులు పాల్గొని అయ్యప్ప స్వాములకు పూలమాలతో సత్కరించారు.




## ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి

**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న**

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

భద్రాది కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులను మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న తీవ్రంగా ఖండించారు. సీఎం కేసీఆర్ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో పర్యటన నేపథ్యంలో ఆమెను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలపై వినతి పత్రాలు ముఖ్యమంత్రికి విన్నవించుకునే స్వేచ్ఛ లేకుండా ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని, రాజ్యాంగంలో ఎవరైనా వారి అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా విన్నవిం చుకునే హక్కు మాట్లాడే హక్కు ఉంటుందని, ఏ రకమైన నిరసన లేకుండా అక్రమ అరెస్టు చేయడం ప్రజల గొంతును నొక్కడమేనని విమర్శించారు. వెంటనే ముందస్తు అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో ప్రజా గొంతుకులను నొక్కలేరని, రాబోవు కాలంలో అందుకు తగిన గుణపాఠం తప్పదన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**టీపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ**

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం టీపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణతో పాటు కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్రి కె.సి.అర్ నియోజకవర్గంకి వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని, ముందుగా అరెస్టు చేసి పాల్వంచ పోలీస్ స్టేషన్‌కి తరలించి అక్కడ నుండి ములకలపల్లి పోలీస్ స్టేషన్ తరిలించారని తెలిపారు. ముఖ్యమంత్రి కె.సి.అర్‌కు ఎందుకు కాంగ్రెస్ పార్టీ అంటే భయం అని, ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టులు చేపించడం ఎంత వరకు సమంజసమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కంచు కోట అని, పోలీసుల బలముతో అరెస్టులు చేపించినా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు ఇస్తే కె.సి.అర్ నీవు నియోజకవర్గంలో అడుగు కూడా పెట్టలేవని, కొత్తగూడెం నియోజకవర్గంలో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని, బి అర్ యస్ మట్టి కొట్టుకొని పోవడం తథ్యం అని విమర్శించారు.



అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరయ్య చౌదరి, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి సత్యనారాయణ, కొండ వెంకన్న గౌడ్ తదితరులు అరెస్టయినా వారిలో ఉన్నారు.

**సంఘీభావం తెలిపిన రాయల శాంతయ్య బృందం**

టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణని అక్రమంగా అరెస్టను ఖండిస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య బృందం ములకలపల్లి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా రాయల శాంతయ్య మాట్లాడుతూ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అక్రమ అరెస్టును ఖండిస్తూ ముఖ్యమంత్రి నీ మొండి వైఖరికి చరమ గీతం పాడే రోజులు అతి దగ్గరలో ఉన్నాయని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసి ఉంటే తమ నాయకులను అరెస్టు చేయవలిసిన అవసరం ఉండేది కాదన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును అపాలేవని హెచ్చరించారు, తమ నాయకుడు ఏడవల్లి కృష్ణ పిలుపు ఇస్తే కొత్తగూడెం నియోజకవర్గంలో అడుగు పెట్టకుండా



చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, మాయ మాటలతో పబ్బం గడపడం.. ప్రజలను మోసం చేయడం ఇక ఆపాలని తెలిపారు. అరెస్ట్‌లో బాగంగా పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చావ వీరయ్య చౌదరి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమములో చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, లక్ష్మిదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, కాంగ్రెస్ నాయకులు వెలేటీ వెంకటేశ్వర్లు, చుంచుపల్లి యూత్ నాయకులు శనగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టిసారించాలి

- 14 అంశాలపై సిఎంకు వినతిపత్రం అందిస్తాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సం జిల్లాకు వస్తున్న నేపద్యంలో ఇక్కడి సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా కోరారు. స్థానిక శేషగిరిభవన్లో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో జిల్లా స్థాయి కార్యాలయాన్ని ఒకేచోటకు తెచ్చే విధంగా నూతన భవనం నిర్మాణం చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవంతోనే సరిపెట్టుకోకుండా ఇక్కడి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో పోడు సమస్య ప్రధానంగా ఉందని, 2.92లక్షల ఎకరాలు పోడు భూమి పేదల సాగులో ఉందని, పోడు పట్టాలకోసం పేదలు దరఖాస్తు చేసుకొని ఉన్నారని, వీరికి త్వరితగతిన పట్టాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో పునుకుడుచెల్క, రాంపూర్, కాచనపల్లి, గుండాల, అనిశెట్టిపల్లి ప్రాంతాల్లో విస్తరమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, ప్రతిపాదనలో ఉన్న ఈ ప్రాంతంల్లో నూతన భూగర్భగనులు ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు ఉపాది కల్పించాలని కోరారు. జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు నీటి ప్రాజెక్టులు అవసరమని, నిర్మాణంలో ఉన్న సీతారామా ప్రాజెక్టు వల్ల జిల్లా రైతులు తమ భూములు కోల్పోతున్నారని, ఇక్కడి నీరు తరలివెలుతుందని ఐనా ఇక్కడి రైతాంగానికి ఎలాంటి ఉపయోగంలేకుండా పోతుందన్నారు. ప్రగళ్ళపల్లి రిజర్వాయర్, రేళ్ళపాడు రిజర్వాయర్ను తక్షణమే నిర్మించి సీతారామా ప్రాజెక్టు ద్వారా నీటి నిల్వ పెంచాలని కోరారు. ఈ ప్రాజెక్టుతోపాటు సీతమ్మసాగర్ ప్రాజెక్టు, సింగరేణి ఓసీ విస్తరణతో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. నూతన కలెక్టరేట్ నిర్మాణంతో ఈసిఈ హాస్టల్ భవనాలను కూల్చివేశారని, ఇదే ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నందున తక్షణమే నిధులు మంజూరుచేసి హాస్టల్ నిర్మాణం చేపట్టాలని



కోరారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉందని, దీన్ని పూర్తి చేసేందుకు తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులు పదవి విరమణ పొందిన తర్వాత స్వంతిళ్ళు లేకపోడంతో ఇబ్బందులకు గురి అవుతున్నారని, గతంలో ఇచ్చిన హామీ మేరకు స్వంత ఇంటి నిర్మాణంకోసం తగిన చర్యలు చేపట్టాలని, పాత క్వార్టర్లను మాజీ కార్మికులకు కేటాయించి వారి స్వంతింటి కలను నెరవేర్చాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి పేదలకు గృహవసతి కల్పించాలని, స్వంత స్థలం ఉన్న వారికి రూ.6లక్షలు మంజూరు చేయాలని, అర్హులైనవారందకి ఎలాంటి షరతులు, పైరవీలకు తావులేకుండా దళితబందు పథకం మంజూరుచేసి ఉపాది కల్పించాలని కోరారు. పాల్వంచ ప్రాంతంలో ఎన్ఎండిసి పరిధిలోని స్పాంజరన్ కర్మాగారికి 400ఎకరాలకు భూములు ఉన్నాయని, ప్రస్తుతం ఉత్పత్తి నిలిచిపోయిన పరిస్థితిలో ఈ కర్మాగారాన్ని పునరద్దరించే విధంగా కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని కోరారు. సింగరేణి, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను క్రమబద్ధీకరించే విధంగా చర్యలు చేపట్టి హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రధానమైన ఈ 14 అంశాలను పేర్కొంటూ సిపిఐ జిల్లా సమితి తరుపున వినతిపత్రం అందించనున్నట్లు సాబీర్ పాషా తెలిపారు.

---

## జిల్లా రియల్టర్ అసోసియేషన్ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా 'కాటేపల్లి జనార్ధన్'

### ప్రకటించిన రియాల్టర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

శక్తి వంచన లేకుండా పనిచేస్తూ, అందరినీ కలుపుకుపోయే వ్యక్తిత్వం ఉన్న 'కాటేపల్లి జనార్ధన్ రావు' ను ఖమ్మం జిల్లా రియల్టర్ అసోసియేషన్ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్ర రియాల్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు ప్రకటించారు. బుధవారం ఖమ్మం నగరంలోని జిల్లా రియాల్టర్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ.. కాటేపల్లి రంగారావు అన్నపూర్ణ దంపతుల రెండవ సంతానంగా ఖమ్మం జిల్లా కొనిజర్ల గ్రామం నందు జన్మించిన కాటేపల్లి జనార్ధన్ చిన్ననాటి నుండే స్వశక్తిగా ఎదగాలని ఆలోచనతో 1989లో ఖమ్మం





పట్టణముకు వచ్చి కిరాణా షాప్తో జీవన సాగిస్తూ ఎంతో మందికి ఉపాధి కల్పించిన సహృదయుడు అన్నారు. 2007వ సంవత్సరం రియల్ ఎస్టేట్ రంగం ఆరంభం నుంచి ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి తను సొంతంగా రెండు వెంచర్లు వేసి ఎంతోమంది రియల్టర్స్ కి ఉపాధి కల్పించిన మానతావాది కాటేపల్లి జనార్ధన్ అన్నారు. అటువంటి వ్యక్తి ద్వారా రాబోయే రోజుల్లో రియాల్టర్ అసోసియేషన్ ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని గ్రహించే ఖమ్మం జిల్లా రియల్టర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, జిల్లా అధ్యక్షులు అన్నం వీరప్రసాద్ రావు, జిల్లా కమిటీ సమక్షంలో కాటేపల్లి జనార్దన్ రావుకు బాధ్యతలు అప్పగించామన్నారు.. ఈ సందర్భంగా జిల్లా నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన కాటేపల్లి జనార్ధన్ రావు మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను, అవకాశాన్ని శక్తివంచన లేకుండా సమర్థంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా రియల్టర్ అసోసియేషన్ ను మొదటి స్థానంలో ఉంచేందుకు జిల్లా కమిటీ సహకారంతో ముందుకు వెలతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రియల్టర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అల్లిక సంతోష్ యాదవ్, జిల్లా కమిటీ కోశాధికారి బుర్ర సురేష్ బాబు, క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ కుమ్మరి కుంట్ల కైలాష్, జిల్లా రియల్టర్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్, ఖమ్మం నగర రియల్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ కె అన్వర్ పాషా, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి పఠన్ జానీ, నగర కమిటీ సభ్యులు పాశం నరేష్, టి రామచందర్, వంగవీటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

---



## గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన

**శామ్, జనవరి11(కెరటం ప్రతినిధి)**

అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి బుధవారం సమావేశంలో భాగంగా ఈరోజు శ్రీనగర్ ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ, సీడీపీఓ కనకదుర్గ, ఎపిఎమ్ రాజు పాల్గొని మాట్లాడుతూ తల్లి గర్భంలో బిడ్డ పడ్డ దగ్గర నుండి బిడ్డ పుట్టి స్కూల్ వెళ్ళే వయసు బిడ్డకు 5 సంవత్సరాల వచ్చిందాక అంగన్వాడీ సంరక్షణలోనే ఉంటారని, గర్భిణీతో ఉన్న ప్రతి ఒక్క మహిళ మంచి పౌష్టికాహారం, ప్రతి రోజూ గుడ్డు, పాలు, ఆకుకూరలు తినాలని, వాకింగ్ చేయాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డ పుడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి రామ తిరుపతి, సూపర్వైజర్ రమణ, అంగన్వాడీ టీచర్లు యూనియన్ లీడర్ పద్మ, పుష్ప, అంజలి, విజయలక్ష్మి, చిన్నాదేవి, పద్మ, విజయశ్రీ, ఆయమ్మలు మణి, మల్లమ్మ, రాంబాయి, పద్మ, గ్రామ దీపికలు జంగం విజయ, పద్మ, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

